సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
మంగళవారం 19 మే 2026

## జిల్లాలో ఘనంగా క్రీడా వేసవి శిక్షణ శిబిరాలు

### విజేతలకు జిల్లా కలెక్టర్ అభినందనలు

పుట్టపర్తి మే 17 సీమ వార్త.





సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అనుమతితో శ్రీ సత్యసాయి జిల్లాలో 50 సమ్మర్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నారు. క్రీడా యాప్‌లో నమోదైన 1,692 మంది విద్యార్థులు (బాలురు, బాలికలు) ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ శిబిరాల్లో ఉత్సాహంగా శిక్షణ పొందుతున్నారు. శిబిరాలు నిర్వహిస్తున్న, కోచెస్, పీడీలు, పీఈటీలు మరియు సీనియర్ ఆటగాళ్లకు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా క్రీడా పరికరాలను అందజేశారు. అనంతపురం ఆర్‌డీటీ స్టేడియంలో జరిగిన శాప్ లీగ్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో శ్రీ సత్యసాయి జిల్లా అండర్ -15 బాలికల జట్టు విజేతగా నిలిచింది. విజేతలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ కుమారి సువర్ణ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్ పాల్గొన్నారు.



# రోడ్డు వేసి వచ్చా....
# ఆనాటి ఆ అవ్వ కోరిక నెరవేర్చ..!!

......ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ...శ్రీరంగరాజుపల్లికి రోడ్డు నిర్మిస్తున్నా.

.....త్వరలో 18 కోట్లతో పరిగిలో రహాదారులకు భూమిపూజ.

చంద్రన్న పవనన్న దీవెనలతో.... నియోజకవర్గంలో ఊరు రా రోడ్లు.

.....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పరిగి మే 17 సీమ వార్త.





శ్రీరంగరాజుపల్లికి రోడ్డు నిర్మించిన తరవాతే గ్రామంలోకి వస్తానని గడిచిన ఎన్నికల్లో హామీ ఇచ్చానని, ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకున్నానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మండలంలోని రూ.3.50 కోట్లతో పరిగి - శ్రీరంగరాజుపల్లి రోడ్డు నిర్మాణానికి సోమవారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుం దన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దీవెనలతో నియోజక వర్గ వ్యాప్తంగా విస్తృతంగా రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. పరిగి - శ్రీరంగరాజుపల్లి రహదారితో పాటు పరిగి నుంచి సిరికోళం కు 3 కోట్లు సోమందేపల్లి రోడ్డు నుంచి ఊటుకూరుకు 3 కోట్ల 80 లక్షలు,,రూ.3.20 కోట్లతో ఆనందపురం - సంగమేశ్వరకు రోడ్డు, మదిగిర - మోద 56 మదిగిరి నుండి చెర్లోపల్లి కు 82 లక్షలు, , పరిగి - హిందూపురం వయా స్టేట్ బోర్డర్ వరకూ రోడ్డు 4కోట్ల 11 లక్షలు ,ఊటుకూరు నుండి టీడీ పల్లికు 2 కోట్ల 10 లక్షలు,శ్రీరంగరాజుపల్లి - చెర్లోపల్లికి రోడ్డులు నిర్మించబోతున్నామన్నారు. - మిగతా3లో



# ఖాకీల వలలో...
# టాయ్ కరెన్సీ ముఠా...!!

సులభంగా డబ్బు సంపాదించాలని ఆశించి మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు చేసిన జిల్లా పోలీసులు

పోలీస్ అధి కారుల వేషధారణలో అమాయకులను మోసం చేసేందుకు కుట్ర

లక్ష అసలు నోట్లు ఇస్తే రూ.10 లక్షల ఫేక్ కరెన్సీ ఇస్తామని ఎరవేసిన ముఠా

హిందూపురం పోలీసుల అప్రమ త్తతతో భగ్నమైన భారీ మోసం : ఐదుగురు నిందితులు అరెస్ట్

రూ.50 లక్షల టాయ్ కరెన్సీ, సామగ్రి, కౌంటింగ్ మెషీన్, స్కార్పియో వాహనం సీజ్

కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని అభినం దించిన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్



# పర్యాటక రంగం పరుగులు పెట్టిద్దాం..!!

.....కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్



అనంతపురము, మే 18:సీమ వార్త

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పర్యాటక అభివృద్ధి కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కొనకొండ్ల వద్దనున్న జైనుల జంబుద్వీప చక్రం అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని, దీనిపై జైనులతో ఆర్కియాలజీ అధికారులు సమావేశం నిర్వహించాలన్నారు. నగరంలోని శిల్పారామంలో మాస్టర్ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేయించాలని, అక్కడ అవసరమైన చేతివృత్తులు, ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. కుందుర్పి కోటకు - మిగతా3లో

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# "వాసగిరి" ముందు "ఊరి లో చిల్లర గాల్లు"..!!

.....సమాజానికి మంచి సందేశాల వేదిక లఘు చిత్రాలు.

.... వాసగిరి మణికంఠ చేతులు మీదుగా.... ఊరిలో చిల్లర గాళ్ల పోస్టర్లు విడుదల.

.....- గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ.





**గుంతకల్లు మే 17 సీమ వార్త:** గుంతకల్ పట్టణానికి చెందిన యువకులు వారి వైవిధ్యమైనటువంటి ప్రతిభతో సమాజానికి ఉపయోగపడే సందేశాత్మక లఘు చిత్రం "ఊర్లో చిల్లర గాళ్లు" పోస్టర్ ఆవిష్కరణ గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ చేతుల మీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ వేయి మాటలతో చెప్పలేని విషయాన్ని ఓ చిన్న చిత్రంతో చెప్పాలనే ప్రయత్నంలో భాగంగా సమాజంలో చైతన్యం కలిగించాలని ప్రస్తుతం ఇంట,బయట అమ్మాయిలు ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందులు మరియు హింసల వల్ల ఎన్నో అనర్థాలు చోటుచేసుకుంటున్నాయి ఇది సమాజానికి మంచిది కాదు అని కళ్ళ కట్టినట్టుగా లఘు చిత్రం ద్వారా చూపించే ప్రయత్నం చేసిన గుంతకల్ యువకులు డైరెక్టర్ రాజు మరియు షణ్ముఖ, వెంకటేష్ షార్ట్ ఫిలిం టీం సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందించారు... సామాజిక స్పృహ కలిగించేలా షార్ట్ ఫిలిమ్స్ చిత్రీకరిస్తున్న ఇలాంటి వారికి మా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బండి శేఖర్ గుంతకల్ నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# చడి చెప్పుడు కాకుండా... జనరేటర్ ఒకటే మాయం.

.... గోరంట్ల మేజర్ పంచాయతీ లో షెటర్ ధ్వంసం చేసి చోరీ.. ఇంటి దొంగల పనికి అనుమానం.

గోరంట్ల మే 17 సీమ వార్త.

గోరంట్ల మేజర్ పంచాయితీ కార్యాలయంలో ఆదివారం రాత్రి చోరీ సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఒక జనరేటర్ మాయం కావడం దుండగులు వెనకవైపు ఉన్న షట్టర్ ను ఇనుపరాట్లతో పెకిలించి లోనికి చొరబడి కొంతకాలంగా వాడుకలో లేని ఒక జనరేటర్ ను అపహరించినట్లు సిబ్బంది తెలిపారు. అయితే జనరేటర్ ఉన్న హాలులో సచివాలయానికి సంబంధించిన అనేక కంప్యూటర్ విలువైన పరికరాలు ఉన్నప్పటికీ వాటి జోలికి పోకుండా కేవలం వాడుక లో లేని జనరేటర్ మాత్రమే దుండగులు ఎత్తుకెళ్ళడం పై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. పంచాయతీ కార్యాలయం సంబంధించిన తాళాలు ముగ్గురు వ్యక్తులు దగ్గర ఉంటాయని అయితే







కార్యాలయంలో జనరేటర్ మినహా ఏ ఒక్క వస్తువు చోరీ కి గురి కాలేదని ఈ సంఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఈవో సంజయ్ నాయక్ తెలిపారు. అయితే జరిగిన చోరీలో ఇంటి దొంగల పాత్ర ఉందేమోనని కేవలం అక్కడ పడి ఉన్న జనరేటర్ ను గుజురి కోసం గుడిసెప్పుడు కాకుండా తరలించి సొమ్ము చేసుకున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు దొరికితే వాస్తవ విషయాలు వెలుగు చూస్తాయి.

# జిల్లావ్యాప్తంగా పండ్ల మొక్కలు ఉచితంగా పంపిణీ చేయాలి.

... డీఎఫ్ఓ ను కోరిన...ప్రముఖ పర్యావరణ వేత్త రాజయోగి భాస్కర్ నాయుడు

పుట్టపర్తి మే 17 సీమ వార్త.

జిల్లాలో గల ప్రతి గ్రామానికీ పండ్ల మొక్కల పంపిణీ వాటిని సంరక్షించు కార్యక్రమం చేపట్టాలని వారిని కోరారు.దేశంలోని రెండవ కరువు జిల్లా ఉమ్మడి అనంతపురం జిల్లా .ఈ జిల్లాలో కరువు నివారణ చర్యల కొరకు ప్రభుత్వం వందల కోట్లు ప్రజాధనాన్ని వెచ్చిస్తుంది దాన్ని సరైన మార్గంలో సమస్త జీవరాసులకు ఉపయోగపడేలాగా వాడితే అందరికీ మేలు జరుగుతుందన్నది నా భావన. అందులో భాగంగా. ప్రతి మనిషి జీవించడానికి 10 వృక్షాలు అవసరమవుతాయి ఈ విషయాన్ని జిల్లా ప్రజలందరికీ తెలియ చేయకపోవడం వల్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు ఒక మనిషి జీవించడానికి సంవత్సరానికి దాదాపు 300 కేజీల ఆక్సిజన్



అవసరమవుతుంది అలాగే వారు వదిలే కార్బన్డయాక్సైడ్ శుద్ధి చేయడానికి కూడా చెట్లు కావాలి. అలా ప్రతి మనిషి కనీసం 10 మొక్కలు నాటి పెంచాలి ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేస్తూ.. ఇంటింటికి పండ్ల మొక్కలు పంపిణీ అన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామ గ్రామంలోనూ అవగాహన సదస్సులు నిర్వహించి మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడానికి మొక్కలను అందజేయమని కోరారు. గత పది సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రాణాలు సైతం తెగించి అనునిత్యం పాటుపడుతున్నాను. అందులో భాగంగా రోజు రెండువేల పైచిలుకు మహావృక్షాలు నరకకుండా కాపాడుగలుగుతున్నాం. అంతేకాకుండా ప్రతి సంవత్సరం ఐదు నుండి ఆరు లక్షల మొక్కలు పంపిణీ చేసి విద్యార్థుల చేత గ్రామస్తుల చేత నాటిస్తున్నాం.. మరియు అడవులు కాలిపోకుండా శక్తి వంచన లేకుండా కాపాడటమే కాకుండా గ్రామాలలో చైతన్యం కలిగించడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. ఎన్ హెచ్ ఆర్ సి ఎన్ డి టి జిల్లా ఉపాధ్యక్షులు. నరేష్. సభ్యులు బాలసాయి ఎం నరేష్ పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలోని వర్కర్లకు పెండింగ్లో ఉన్న 5 నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి

- "సమాన పనికి -సమాన వేతనం" అమలు చేయాలని డిమాండ్..
- ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు
- పిజిఆర్ఎస్ లో కలెక్టర్ శ్యాంప్రసాద్ కు వినతిపత్రం అందజేత...

పుట్టపర్తి మే18 (సీమవార్త బ్యూరో) :-

శ్రీ సత్యసాయి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ,గురుకుల హాస్టళ్లలో పనిచేస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగులు అనగా స్వీపర్లు, వాచ్‌మెన్‌లకు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోటకొండ కృష్ణప్ప, జిల్లా అధ్యక్షులు ఎం.మల్లేష్ తదితర నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టళ్లలో రాత్రింబవళ్లు పనిచేస్తున్న పేద స్వీపర్లు, వాచ్‌మెన్‌లకు 5 నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న నిబంధనను రాష్ట్ర ప్రభుత్వమే తుంగలో తొక్కుతోంద అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేయకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.



**మే 30న జిల్లాస్థాయి సమావేశానికి పిలుపు**

అదేవిధంగా మే 30వ తేదీన పుట్టపర్తిలోని బీసీ బాయ్స్ హాస్టల్ నందు నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేష్ తెలిపారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో పనిచేస్తున్న వర్కర్లు అందరూ ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇదాయతుల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే ఫిర్యాదుదారులకు... సామకోటి భోజనం.

....7 వ వారం సైతం 300 మందికి అన్నదానం.



పుట్టపర్తి మే 17 సీమ వార్త

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ప్రతి సోమవారం ప్రజా గ్రీవెన్స్ కు విచ్చేసే జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రైతులు, ప్రజలకు భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో దాదాపు 300 మందికి పైగా గ్రీన్ భారత్ ఫౌండేషన్ తరపున 7వ వారం ఉచిత బోజన సదుపాయం ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి। నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యా ఌ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదర్శంతో ఏర్పాటు చేయడం జరిగింది అని సామకోటి ఆదినారాయణ తెలిపారు.

## ఆర్టీసీ సమస్యలపై కలెక్టర్కు వినతి

పుట్టపర్తి మే 17 సీమ వార్త.



ఆర్టీసీలో నెలకొన్న సమస్యలపై సత్యసాయి జిల్లా కలెక్టర్ కు ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కమిటీ నాయకులు సోమవారం మెమోరాండం సమర్పించారు. కార్యక్రమం రీసన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుజీ వై పి రావు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొనసాగగా రీజినల్ కమిటీ నాయకులు ఆర్ఎస్ రెడ్డి,పి శంకరప్ప, రమణప్ప, పుట్టపర్తి డిపో కార్యదర్శి సాదిక్, పెద్దన్న, శ్రీనివాసులు,కదిరి డిపో అధ్యక్షులు కె దివాకర్, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారంలో చొరవ చూపాలని కోరారు. ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సంస్థ నిర్వహించాలని, సిబ్బంది బకాయిల వెంటనే చెల్లించాలని, డిపోలలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారి సందర్భంగా కోరారు. స్త్రీ శక్తి పథకం విజయవంతం కోసం నూతన బస్సులు కొనుగోలు చేయాలని, పాత బస్సులు ఉన్న తొలగించాలని వారు కోరారు.

## గౌనీపల్లి ఉన్నత పాఠశాల వద్ద జీబ్రా లైన్స్ ఏర్పాటు.

...ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి అభినందనలు.

ఓడి చెరువు మే 18: సీమ వార్త



మండల పరిధిలోని గౌనీ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హైవేపై జేబ్రా లైన్స్ వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి వినతిపత్రం అందజేశారు .స్పందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హైవే రోడ్డు



అధికారులకు తెలియజేయగా గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద సోమవారం జీబ్ర లైన్స్ ఏర్పాటు చేశారు.. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు పి ,విజయమ్మ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు విద్యార్థులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, నాయకులు , కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## డీజిల్, పెట్రోలు, గ్యాస్ ధరలు తగ్గించాలి....

- సీపీఐ మండల కార్యదర్శి శ్రీరాములు నాయుడు డిమాండ్.



డీజల్,పెట్రోల్,గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తున్న సీపీఐ నాయకులు

గాండ్లపెంట మే18 సీమవార్త...

మండలంలోని కురుమామిడి పంచాయతీ లోని రెక్కమాను గ్రామంలో సోమవారం సీపీఐ మండల కార్యదర్శి శ్రీరాములు నాయుడు ఆధ్వర్యంలో డీజిల్, పెట్రోలు, గ్యాస్ ధరల పెరుగుదలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్ నాయక్, రామానుజులు, వెంకటప్ప, సిద్ధప్ప, ఉపేంద్ర, దేవాలా నాయక్, వెంకటాద్రి నాయుడు, మణికంఠ , రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, ధరల పెంపుపై
# పట్టణంలో ర్యాలీ, నిరసన, ధర్నా.





మడకశిర మే 18 సీమ వార్త

డీజిల్, పెట్రోల్ ధరల పెంపునకు నిరసనగా సోమవారం పట్టణంలో ధర్నా , ర్యాలీ, నిరసన కార్యక్రమం వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక నాయకులు శ్రీ ఎస్.ఎల్. ఈరలక్కప్ప ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ: పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ధరల పెంపుపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివ కుమార్, మండల కన్వీనర్ శ్రీరాములు, త్రిలోక్ ,శ్రీనివాస్, సంతోష్, డియల్ ఎంజారే గౌడ్, టౌన్ కన్వీనర్ ఓం కుమార్ రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, రాష్ట్రఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు శేషాద్రి, సికిందర్ నరసింహ, మంజునాథ్, పంచాయతీ అధ్యక్షులు రేకులకుంట లక్ష్మి నరసయ్య గౌడ్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు తగ్గించాలి

-- సిపిఐ ఆధ్వర్యంలో ఆటో లాగుతూ నిరసన



సోమందేపల్లి మే 18 సీమ వార్త

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో సిపిఐ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు తగ్గించాలని సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ కంపెనీలైన అదాని అంబానీ లకు లాభం చేకూర్చే విధంగా సామాన్యులపై నిత్యవసర ధరలు పెంచుతూ దేశ ప్రజల నడ్డి విరుస్తూ పెట్రోల్ పై లీటరు మూడు రూపాయల 30 పైసలు, డీజిల్ 3 రూపాయల 14 పైసలు రేట్లు పెంచుతూ ప్రజలపై బారాల మోపుతూ పెంచిన ధరల వల్ల నిత్య అవసరాల వస్తువులు ధరలు పెరుగుదల రైతాంగం పై పండించిన పంటలు రవాణాపై అధిక భారం పడుతుంది. ఎన్నికల ముందర పెట్రోల్ పై ఒక పైసా కూడా పెంచబోమని ప్రజలకు వాగ్దానం చేసి ఎన్నికలలో ప్రజలకు అబద్దాల హామీలిచ్చి ఓట్లు వేయించుకోవడం ఎన్నికలు అయిపోగానే ధరలు పెంచి ప్రజలకు మోసం చేస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్రోల్ లీటర్ మీద కేంద్ర ప్రభుత్వం 21 రూపాయలు టాక్స్ రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలు టాక్స్ వసూలు చేస్తున్నాయని ట్యాస్ లు తగ్గించుకోకుండా ప్రజలపై ధరలు పెంచుతూ తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్ సహాయ కార్యదర్శిలు చాంద్ బాషా అంజనమ్మ జిల్లా కౌన్సిల్ సభ్యులు శీలా నారాయణస్వామి పార్టీ సభ్యులు గంగరాజు ఆంజనేయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర మండలం
## దిగుఅచంపల్లిలో ఉద్రిక్త పరిస్థితులు



మడకశిర మే 18 సీమ వార్త

మండల పరిధిలోని దిగువ అచ్చంపల్లిలో సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చెక్కభజన కార్యక్రమానికి ముందుగానే పోలీసుల పర్మిషన్ తీసుకున్న గ్రామస్తులు అనుమతి ఉన్నప్పటికీ భజన చేస్తున్న వారిపై పోలీసుల అకస్మాత్తుగా దాడి భక్తులపై లాఠీచార్జ్ జరిగిందని ఆరోపణలు మహిళలు, యువకులు భయాందోళనకు గురైన ఘటన గ్రామంలో ఉద్రిక్త వాతావరణం, స్థానికుల్లో ఆగ్రహం పర్మిషన్ ఇచ్చి మళ్లీ ఎందుకు అడ్డుకున్నారు అంటూ గ్రామస్తుల ప్రశ్న పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన గ్రామస్తులు, తీవ్ర నిరసనలు పోలీస్ స్టేషన్ ముందు భారీగా చేరిన ప్రజలు ఘటనపై పూర్తి వివరాలు వెల్లడించాలంటూ డిమాండ్ చేస్తూ ఉన్నతాధికారులు స్పందించాలని గ్రామస్తుల విజ్ఞప్తి పోలీసుల చర్యలపై విచారణ జరపాలన్న డిమాండ్లు చేశారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

-- చేనేత మండల కార్యదర్శి

సోమందేపల్లి మే 18 సీమ వార్త

చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ చేనేత మండల కార్యదర్శి జింక నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మారుతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత ముడి సరుకులు వార్పు, జరీ, రేషం, తదితర సరకులు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని చేనేత చీరలు కొనుగోలు లేకపోవడంతో గిట్టుబాటు ధర కలగడం లేదని దీంతో చేనేత వ్యవస్థ రోజురోజుకీ సంక్షోభంలో కూరుకు పోతుందని కూటమి ప్రభుత్వం చేనేతలకు అమలు చేస్తానన్న హామీలైన ప్రతి చేనేత కార్మికులకు నేతన్న నేస్తం రూ" 25 వేలు, 50 సం"లు నిండిన నేత కార్మికులకు



వృద్ధాప పింఛన్,ఇల్లు లేని పేద చేనేతలకు ఇంటి స్థలంలో పాటు షెడ్డు నిర్మించాలని ఇంటి స్థలం ఉన్నవారికి రూ "6 లక్షల రూపాయలు ఇల్లు నిర్మాణానికి అందించాలని అద్దె ఇళ్లలో మగ్గం నేస్తున్న చేనేత కార్మికులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలని తదితర చేనేత డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల చేనేత మండల అధ్యక్షుడు ఎస్ బాబు, వ్యవసాయ కానక సంఘ జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య చేనేత మండల నాయకుడు బెస్త కిష్టప్ప భవన కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రవి నాగభూషణ నాయకుడు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా వెంకటేశులు మాజీ వార్డ్ నెంబర్ వెంకటేశులు చేనేత కార్మికుడు ఈడిగ లక్ష్మీనారాయణ గీత కార్మికులు రామకృష్ణప్ప చేనేత మండల నాయకులు కుమ్మరి కిష్టప్ప సంజీవప్ప చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో లెన్స్‌కార్ట్‌కు వ్యతిరేకంగా ఆందోళన..

- పీజీఆర్ఎస్ లో కలెక్టర్‌కు బీఎస్పీ నాయకులు, ఆప్టికల్ వ్యాపారుల వినతి
- స్థానిక వ్యాపారుల ఉపాధి దెబ్బతింటుందని ఆవేదన

...బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్

పుట్టపర్తి మే18 (సీమవార్త బ్యూరో) :-

ధర్మవరం పట్టణంలో లెన్స్‌కార్ట్ వంటి కార్పొరేట్ సంస్థల ప్రవేశం వల్ల స్థానిక చిన్న ఆప్టికల్ వ్యాపారుల జీవనోపాధి దెబ్బతింటుందని బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆప్టికల్ షాపుల యజమానుల సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం ఆప్టికల్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిపాటి సురేష్ చౌదరి మాట్లాడుతూ ధర్మవరంలో 200 కుటుంబాలు నేరుగా... మరో 2 వేల మంది పరోక్షంగా ఈ వ్యాపారంపై ఆధారపడి బతుకుతున్నారని తెలిపారు. కార్పొరేట్ సంస్థల వల్ల చిన్న వ్యాపారులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వారు ఏర్పాటు చేస్తున్న భవనానికి ఫైర్ ఎన్ఓసీ కూడా లేదని ఆరోపించారు. ఇది ప్రజల భద్రతకు ముప్పు అని తెలిపారు. అనంతరం బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ వ్యాపారాల పేరుతో మత విద్వేషాలు రెచ్చగొట్టే సంస్థలను శ్రీ సత్యసాయి జిల్లాలోకి రానివ్వం. స్థానికుల ఉపాధిని కాపాడుకుంటాం అని హెచ్చరించారు. వినతి పత్రం స్వీకరించిన కలెక్టర్ శ్యాంప్రసాద్ సానుకూలంగా స్పందించి కార్పొరేట్ల వల్ల స్థానికుల జీవనోపాధి దెబ్బతినకూడదు. నిబంధనలు పాటించని సంస్థలకు అనుమతులు ఇవ్వమని స్పష్టం




చేశారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ, మున్సిపల్, ఆర్డీవో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నారాయణస్వామి, హరి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కమతం కాటమయ్య, కార్మిక సంఘం నాయకులు రాయుడు, కుల్లాయప్ప, విద్యార్థి సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా పేద చిన్నారుల నడుమ మున్సిపల్ కమీషనర్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుక.

- పేద విద్యార్థులకు తీపి వంటకాలతో భోజన వసతి ఏర్పాట్లు చేసి స్వయంగా వడ్డించి అన్నదానం చేసిన మున్సిపల్ కమీషనర్ దంపతులు.

హిందూపురం మే18,సీమవార్త.

హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో కొనసాగుతున్న ఉచిత వేసవిబడి విద్యార్థులకు సోమవారం హిందూపురం మునిసిపల్ కమీషనర్ సుగుణమల్లికార్జున దంపతులు అన్నదానం చేయడం జరిగిందని నిర్వాహకులు కె.సాయికళ-కె.మాళప్ప దంపతులు పేర్కొన్నారు. రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నాగరత్న మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న 28 వ సం.రం ఉచిత వేసవిబడి పేద విద్యార్థులకు తీపి వంటకాలతో భోజన వసతి ఏర్పాట్లు చేసి స్వయంగా వడ్డించి మున్సిపల్ కమీషనర్ సుగుణమల్లికార్జున దంపతులు అన్నదానం చేశారు. అంతకు ముందు కమీషనర్ దంపతులను పాఠశాల యాజమాన్యం సాయికళ - మాళప్ప దంపతులు, రాజ్యలక్ష్మి మోహన్, సింగర్ రాజు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు. తదుపరి కమిషనర్ మల్లికార్జున దంపతులు పేద చిన్నారుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకొన్నారు .విద్యలో ముందుండాలని సూచించారు. చిన్నారుల నడుమ కాసేపు గడిపినందుకు ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. చిన్నారులు కమీషనర్ దంపతులకు వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు కే సాయికళ, కె.మాళప్ప, బి ఐ టి అధ్యాపకులు దయానంద్, డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలం, సంగీతం మాస్టర్ రాజు, డాన్స్ మాస్టర్ సాయి, సింగర్ గణేష్, కుమారి, మమత, గాయిత్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపుకు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వినూత్న అడుగు





- ఆర్టీసీ బస్సులో కలెక్టరేట్‌కు ప్రయాణం

పుట్టపర్తి మే18 (సీమవార్త బ్యూరో) :-

ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ వినూత్న నిర్ణయం తీసుకున్నారు.'నో వెహికల్ డే' ను పాటిస్తూ, పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలనే సందేశంతో ఆయన సోమవారం తన క్యాంపు కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులో సామాన్య ప్రయాణికుడిలా ప్రయాణించారు. బస్సులో ప్రయాణించి కలెక్టరేట్‌కు చేరుకున్న జాయింట్ కలెక్టర్,నేరుగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్‌కు చేరుకుని అర్జీలను స్వీకరించారు. కాలుష్య నివారణకు, ఇంధన వనరుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా వారంలో ఒకరోజు సొంత వాహనాలకు దూరంగా ఉండి, ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా జేసీ పిలుపునిచ్చారు. ఉన్నతాధికారి స్వయంగా బస్సులో ప్రయాణించి ఆదర్శంగా నిలవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు అన్ని అంశాలలో ముందుండాలి

గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి.



ధర్మవరం రూరల్ మే 18 సీమవార్త :

విద్యార్థులు అన్ని అంశాలలో ముందుండాలని, అప్పుడే భవిష్యత్తులో ముందంజలో ఉంటారని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి శిక్షణా తరగతులకు ఎల్ఐసి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని నీతి పద్యాలను బోధించడం జరిగిందన్నారు. తదుపరి పద్యములను పలికించడం జరిగింది అని తెలిపారు. పిల్లలకు రీడింగ్ ను ఎలా చదవాలి అనే విషయాన్ని కూడా విద్యార్థులకు తెలియజేశామని తెలిపారు. నేటి ఈ శిక్షణా కార్యక్రమంలో 35 మంది విద్యార్థులు రిసోర్స్ పర్సన్స్ ఇద్దరు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రాము, శివమ్మ, రమణా నాయక్, గంగాధర్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేతి వృత్తి దారులను ఆదుకోండి..

**- ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి**

**ధర్మవరం రూరల్ మే 18 సీమవార్త :**

చేతివృత్తిదారులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి తెలిపారు. ఈ సందర్భంగా చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లా ధర్మవరం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఇంకా చలపతి మాట్లాడుతూ చేతి వృత్తిదారుల ఆదుకోవాలని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు ఇవ్వాలని, ప్రతి ఒక్క రజక కుటుంబానికి 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వాలని, వెనకబడిన వర్గాలకు 50 ఏళ్లు నిండిన ఒకరిక పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇవ్వాలని, అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా చేనేత కార్మికులకు ఇవ్వవలసిన నేతన్న నేస్తం 24000 ను పూర్తిగా నిలుపుదల చేయడం దారుణం అన్నారు.
రేషం ధరలు అధికంగా పెరగడంతో చేనేత కార్మికుల పనులు కోల్పోతున్నారని, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టడంతో 2019 న అప్పటి ప్రభుత్వం నెలకు కుటుంబానికి 600 రూపాయలు ఇవ్వడం మొదలు పెట్టింది అని, 2014 న అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం 1000 రూపాయలుగా పెంచి మూడు సంవత్సరాలు ఇవ్వడం జరిగిందన్నారు.




చేనేత సంఘాలుతోపాటు మళ్లీ పోరాటానికి దిగాయి వైసిపి కూడా పాల్గొన్నది అని, 2019 లో వైసీపీ అధికారంలోకి వచ్చాక నెలకు 2000 లెక్కన 12 నెలలకు 24 వేలు నేతన్న నేస్తం పేరుతో ఇవ్వడం మొదలుపెట్టారు తెలిపారు. ఐదు సంవత్సరాలు కొనసాగింది 2024 ఎన్నికల తర్వాత ఇప్పటి ప్రభుత్వం ఆపేసింది రేషన్ రేట్లు 6000 నుంచి 7000 వరకు పెరిగిన ఫలితంగా చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే నేతన్న నేస్తం 24000 కు మరింత పెంచి చేనేత కార్మికులకు వెంటనే ఇవ్వడం మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు గుర్రం వెంకటస్వామి, చేతి వృత్తి నాయకులు నియోజకవర్గ నాయకులు సన్న పెద్దన్న ,శ్రీనివాస్ ,ఈశ్వరయ్య, సిపిఐ నాయకులు కాటమయ్య, కుళ్లాయప్ప, జింక కేశవ, వెంకటేష్ సీనియర్ నాయకులు భుజంగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుకూ చట్టపరిధిలో న్యాయం చేస్తాం :-జిల్లా ఎస్పీ సతీష్ కుమార్





**- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 85 వినతులు స్వీకరణ**

**పుట్టపర్తి,మే18 (సీమవార్త బ్యూరో) :-**

చట్ట పరిధిలో ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుంచి 85 వినతి పత్రాలను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు కుటుంబ వివాదాలు, భూ తగాదాలు, సైబర్ మోసాలు తదితర సమస్యలను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. వినతులను పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి అంశాన్ని నిష్పాక్షికంగా విచారించి చట్టబద్ధంగా పరిష్కరించాలి అని సూచించారు.
వికలాంగుల వద్దకు స్వయంగా వెళ్లిన ఎస్పీ:
కార్యక్రమానికి వచ్చిన వికలాంగులను గమనించిన ఎస్పీ సతీష్ కుమార్ స్వయంగా వారి వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి ఇబ్బందులను ఓపికగా విని, అవసరమైన సహాయం అందించేలా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావచ్చు.అందిన ప్రతి వినతిపై న్యాయపరంగా స్పందిస్తూ బాధితులకు అండగా నిలుస్తాం అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, సీఐలు బొజ్జప్ప, లక్ష్మీకాంత్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కు వినతి




**టి సుండుపల్లి మే 18 సీమ వార్త**

మండలంలోని పలు గ్రామాల రైతులు మామిడి తోటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం మామిడి కాయలు కోత దశకు చేరుకున్న సమయంలో మండలంలోని మండి వ్యాపారస్తులు ఒక్కటిగా ఏర్పడి ఒకే ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులు రామా శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. మామిడి రైతుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వ్యాపారస్తుల ధరల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆంజనేయ స్వామి మాన్యం భూమి ఆక్రమణ పై చింతలపల్లి గ్రామస్థుల ఆగ్రహం.







**ధర్మవరం రూరల్ మే 18 సీమవార్త :**

మండల పరిధిలోని చింతలపల్లి పంచాయతీలో ఉన్న స్వామి మాన్యం (దేవుడి) భూమి కొంతమంది వ్యక్తుల పేరిట ఆన్లైన్ కావడంపై స్థానిక గ్రామస్థులు, నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) లో చింతలపల్లి మహేష్ చౌదరి ,గ్రామస్థుల తో పాటు ఆర్డీఓ, ఎంఆర్ఓలను కలిసి ఈ విషయమై ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.గ్రామస్థుల కథనం ప్రకారం... చింతలపల్లి పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 253 లో ఆంజనేయ స్వామి మాన్యానికి చెందిన భూమి ఉంది. అయితే, ఈ భూమిని పట్టణానికి చెందిన చింతా రామలక్ష్మి, గుండా సుబ్బలక్ష్మి అనే వ్యక్తుల పేర్లపై అక్రమంగా ఆన్లైన్ రికార్డుల్లో నమోదు చేసినట్లు వారు గుర్తించారు. దేవుడికి చెందిన మాన్యం భూమిని ప్రైవేటు వ్యక్తుల పేర్లపై ఎలా మారుస్తారు? ఆన్లైన్ రికార్డుల్లో ఉన్న వారి పేర్లను తక్షణమే తొలగించాలి అని అధికారులను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామి మాన్యం భూమిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అక్రమంగా ఆన్లైన్ అయిన పేర్లను వెంటనే రికార్డుల నుండి తొలగించి, ఆ భూమిని తిరిగి స్వామి మాన్యానికి (దేవాలయానికి) చెందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారి చింతలపల్లి గ్రామస్థులు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి గ్రస్తుల కు పరీక్షలు

**టి సుండుపల్లె మే 18 సీమ వార్త**





రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నందు ఉచిత టి బి ఎక్సరే కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ శేఖర్ రెడ్డి,డాక్టర్ రుబీన లు తెలియజేసారు.పి హెచ్ సి పరిధిలోని ప్రజలందరికి టిబి నిర్ధారణ పరీక్షలు రాయచోటి టీబీ యూనిట్ ద్వారా దాదాపు 130 మందికి ఎక్సరే పరీక్షలు నిర్వహించడం జరిగిందని వారుతెలిపారు. క్షయ వ్యాధి బీపీ,షుగర్, స్మోకర్స్ డడింకర్స్ కు క్షయ వ్యాధి ఎక్కువగా ఉంటుందని వ్యాధి గ్రస్తులు ఉన్న ఇంటి లోని వారికీ, క్షయ వ్యాధిగ్రాస్తులు ఉన్న చుట్టూ పక్కల వారికీ వచ్చే అవకాశం ఉందని కావున పై లక్షణాలు ఉన్న వారు అందరు ముందు జాగ్రత్త గా పరీక్షలు చేసుకుంటే జబ్బు నిర్ధారణ అయితే 6నెల పాటు మందులు వాడితో పూర్తిగా నయము అవుతుందని వారు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో వీర నారాయణ, నగేష్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ మని కంట, సి హెచ్ ఒ లు, ఎ ఎన్ ఏం లు, అశాస్ పాల్గొన్నారు

## ప్రధాన డిమాండ్లతో ఆర్టీసీ సిబ్బంది ఎర్ర బ్యాడ్జీలు ధరించి గేట్ నిరసన

**మడకశిర మే 18 సీమ వార్త**

రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్టీసీ డిపో ప్రధాన డిమాండ్లతో 20,21 తేదీలలో ఎర్ర బ్యాడ్జ్ లు ధరించి,గేట్ మీటింగ్ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. , తేదీలలో ఉదయం మొదటి బస్సు నుండి బ్యాడ్జిలు ధరించి విధులుకు హాజరు అవ్వడం, గంటలకు గేట్ మీటింగ్ నిర్వహించి రాష్ట్ర కమిటీ ఇచ్చిన మెమోరాండం లోని ప్రధాన సమస్యలపై నిరసన కార్యక్రమం ఉంటుందని మీడియా కు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి ,డిపో కార్యదర్శి కరియప్ప ,రీజనల్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, పాల్గొన్నారు.డిపో చైర్మన్ ముద్దప్ప యూనియన్ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ఆర్టీసీ ద్వారా లేదా ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించాలి అని,స్త్రీ శక్తి బస్సులలో "జీరో "టికెట్ విధానం తొలగించి,మిగతా ప్రయాణికులకు మాత్రమే టికెట్ ఇచ్చే విధానం ప్రవేశపెట్టాలి అని, పి.ఆర్.సి.కమిటీ వేయించి వెంటనే ఐ.ఆర్.ప్రకటించాలి. పెండింగ్ లో వున్న 4 డి.ఏ.లు,అరియర్స్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వాలి ప్రధాన డిమాండ్లతో ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పన్నెండవ పిఆర్సీ కమీషన్ ను నియమించి ముప్పై శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి.

**:-స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు.**

**పెనుకొండ మే 18 సీమవార్త**



ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి పన్నెండవ పిఆర్సీ కమీషన్ ను నియమించి ముప్పై శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పదకొండవ పిఆర్సీ కాల పరిమితి 2023 జూన్ నాటికి ముగిసిందని జులై 1 2023 నుండి పన్నెండవ పిఆర్సీ అమలు కావాల్సి వుండగా మూడు సంవత్సరాలవుతున్నా నేటికీ కనీసం పిఆర్సీ కమీషన్ ను నియమించి పోవడం శోచనీయం అన్నారు.ఇప్పటికే నాలుగు డిఎ లు పెండింగ్ లో వున్నాయని నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా కరువు భత్యం సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించి సరెండర్ లీవ్ బిల్లులు మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో వున్నాయని వాటిని కూడా వెంటనే చెల్లించాలన్నారు.

## పిజిఆర్ఎస్ వేదికగా మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**విభిన్న ప్రతిభావంతుడికి ట్రై సైకిల్ అందజేసిన కలెక్టర్..**

**పుట్టపర్తి మే18 (సీమవార్త బ్యూరో) :-**



స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమానికి ఒక విభిన్న ప్రతిభావంతుడు తన సమస్యను విన్నవించుకోవడానికి వచ్చారు. అతని పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తక్షణమే స్పందించారు. సమస్యను అక్కడికక్కడే పరిష్కరించి, వెంటనే ట్రై సైకిల్‌ను మంజూరు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సదరు విభిన్న ప్రతిభావంతునికి ట్రై సైకిల్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా మేనేజర్ (ఏడీ) అర్చన, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన: ఎస్సై సతీష్ కుమార్



**నల్లమాడ:మే18 (సీమవార్త):**

స్థానిక మండల పరిధిలోని బేల్దారి కాలనీ వద్ద సాయంత్రం నల్లమాడ సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం ఎస్సై సతీష్ కుమార్ తన పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు, ఇన్సూరెన్స్,ఆర్ సి కలిగి ఉండాలని,లేనివారికి జరిమానా విధిస్తామని తెలిపారు.అలాగే ప్రతి ఒక ద్విచక్ర వాహనదారుల రికార్డులను ఆయన పరిశీలించారు.దీంతో తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,మైనర్లు వాహనాలు నడిపినచో అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.అయితే ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు బండిలో లైసెన్స్ తప్పక ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని పుట్టపర్తిలో వైసీపీ భారీ ర్యాలీ

- ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే సోదరుడు దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి





పుట్టపర్తి మే18 (సీమవార్త బ్యూరో) :-

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పుట్టపర్తిలో వైసీపీ నేతలు శుక్రవారం భారీ ర్యాలీ, నిరసన చేపట్టారు. పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోదరుడు దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.వైసీపీ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నేతలు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో సువర్ణకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,కరోనా లాంటి ప్రపంచ విపత్తుల సమయంలో కూడా ప్రజల మీద భారం పడకుండా పాలించిన జగన్ రెడ్డి ఎక్కడ, ప్రతి దానికి కుంటి సాకులు వెతుకుంటున్న కూటమి ప్రభుత్వం ఎక్కడ.? అని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. పెరిగిన ధరలతో సామాన్యుడి బతుకు భారమవుతోందని, వెంటనే ధరలు తగ్గించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించడంతో ర్యాలీ ప్రశాంతంగా ముగిసింది.

## వార్డుల విభజనపై ఏ ఒక్క పార్టీ కైనా అభ్యంతరాలు వుంటే తెలియజేయండి.

- మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య



ధర్మవరం మే 18 సీమ వార్త;

ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ మున్సిపాలిటీలోని 40 వార్డులను 48 వార్డులుగా పెంచడం జరిగిందని కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, పెంచిన వార్డుల జాబితాను పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్టార్ ఆఫీస్, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఏ రాజకీయ పార్టీ అయినా తగిన సలహాలు సూచనలు ఇవ్వదలుచుకునేవారు మే 24వ తేదీలోపు లిఖితః పూర్వకంగా తెలియజేయాలని తెలిపారు.

## అగాపే ఆశ్రమంలో ASI అన్నదానం





యాడికి మే 18 ( సీమ వార్త )

యాడికి మండలం కేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో అనంతపురం టౌన్ వాస్తవ్యులు ASI సాత్రి ప్రసాద్, భార్య లలితమ్మ, కుమారుడు ప్రశాంత్ బాబు, కూతురు హారిక వీరి కుటుంబము బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న ప్రశాంత్ బాబు 28వ పుట్టినరోజు శుభ సందర్భముగా వృద్ధులకు నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారు ప్రశాంత్ బాబు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఉద్యోగంలో ఇంకా మంచి స్థాయికి రావాలని, రెండు చేతులెత్తి ఆశీర్వదించి, వారి కుటుంబానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# డీజిల్, పెట్రోల్ ధరలపై వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ






- ధర్మవరం నియోజకవర్గ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి.

ధర్మవరం రూరల్ మే 18 సీమవార్త :

రాష్ట్రంలో పెరిగిన డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ ధర్మవరంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీను నిర్వహిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలను హోరెత్తించారు. అనంతరం సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచడం దారుణం అన్నారు. ఎన్నికలకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే పెట్రోలు,డీజిల్ ధరలను తగ్గిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ,అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని వారు మండిపడ్డారు, దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధిక ధరలకు పెట్రోలు, డీజిల్ విక్రయించడం జరుగుతోంది అని,ఇప్పుడు తగ్గించడం బదులు మరింతగా పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం ద్వారా సామాన్య ప్రజలపై భారీ భారం మోపడంతో పాటు, రైతాంగం రవాణా రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గ సమన్వయకర్త కేతిరెడ్డి ఆధ్వర్యంలో పెట్రోలు, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ స్థానిక కేతిరెడ్డి గారి కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి నిరసన కార్యక్రమం నిర్వహించామని, తదుపరి ఆర్డీఓ కు వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో చందమూరి నారాయణరెడ్డి, సాయికుమార్, బాల్ రెడ్డి, వెనుజురి నాగరాజు, పట్టణంలోని మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గం నాయకులు,అన్ని అనుబంధ విభాగలు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆనంద్ మరణం చాలా బాధాకరం





....ఆత్మకూరులో ఆనంద్ కుటుంబసభ్యుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

...50 వేల ఆర్థిక సాయం.. భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా

....ఇటీవల మరణించిన కార్యకర్తల కుటుంబాలకు కూడా పరామర్శ

అనంతపురం మే 17 సీమ వార్త.

ఆత్మకూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు అంకే ఆనంద్ మరణం చాలా బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గత శుక్రవారం ఆత్మకూరులోని తన స్వగృహంలో ఆనంద్ స్వల్ప అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే అక్కడ చికిత్స అందిస్తుండగా శనివారం తెల్లవారుజామున పరిస్థితి విషమించి మృతి చెందారు. హైదరాబాదులో ఉన్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ విషయం తెలిసిన వెంటనే ఫోన్ లో వారి కుటుంబసభ్యుల్ని పరామర్శించారు. సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే సునీత ఆత్మకూరులోని ఆనంద్ ఇంటికి వెళ్లారు. ఎమ్మెల్యే సునీతను చూసిన ఆనంద్ కుటుంబసభ్యులు బోరున విలపించారు. ఎమ్మెల్యే సునీత సైతం ఉద్వేగానికి గురయ్యారు. ఆనంద్ పార్టీలో చాలా చురుగ్గా ఉండేవారని.. ప్రతి కార్యక్రమంలో ఎంతో హుషారుగా కనిపించేవారని ఆమె గుర్తు చేసుకున్నారు. ఇంత చిన్న వయసులో ఆనంద్ మరణించడం చాలా బాధాకరమని ఇది ఆయన కుటుంబానికే కాకుండా పార్టీకి కూడా చాలా లోటు అన్నారు. ఆనంద్ కుటుంబ సభ్యులకు 50వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ధైర్యంగా ఉండాలని, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరోవైపు ఇటీవల మరణించిన మరో ముగ్గురు వ్యక్తుల కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. అనారోగ్యంతో మరణించిన సుబ్బర వెంకటేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆత్మకూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మనోరంజన్ బంధువులు, గ్యాస్ శీన సోదరుడు అంకె శ్రీహరి పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యుల్ని కూడా ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. ఆయా కుటుంబాల్లో వ్యక్తులను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారిని ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీతో పాటు తాము కూడా అండగా ఉంటామని, అధైర్య పడవద్దని సూచించారు....

# ధర్మవరంలో లెన్స్కార్ట్ ప్రవేశంపై వ్యాపారస్తులు ఆందోళన

- స్థానిక ఉపాధుల పరిరక్షణకు కలెక్టర్కు వినతి

-- అధికారులకు సమగ్ర విచారణ ఆదేశాలు

ధర్మవరం రూరల్ మే 18 సీమవార్త :



ధర్మవరం పట్టణంలో కార్పొరేట్ ఆప్టికల్ చైన్ లెన్స్కార్ట్ ప్రవేశంపై స్థానిక ఆప్టికల్ వ్యాపారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక ఆప్టికల్ షాపులు ఢ యజమానుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న స్థానిక ఆప్టికల్ షాపులు సుమారు 200 కుటుంబాలకు ప్రత్యక్ష ఉపాధి, 1500--2000 మందికి పరోక్ష జీవనాధారం కల్పిస్తున్నాయని సంఘం నాయకులు తెలిపారు. భారీ పెట్టుబడులు, తక్కువ ధరలు, కార్పొరేట్ వ్యాపార విధానాలతో పెద్ద సంస్థలు ప్రవేశిస్తే స్థానిక చిన్న వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిని వందల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ధర్మవరం ఎల్లప్పుడూ సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని, స్థానిక వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలందిస్తున్నారని తెలిపారు. దేశంలోని పలు ప్రాంతాల్లో లెన్స్కార్ట్పై ప్రజల్లో అభ్యంతరాలు, బహిష్కరణ పిలుపులు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ధర్మవరంలో కూడా సామాజిక, ఆర్థిక ప్రభావాలపై ప్రజల్లో ఆందోళన నెలకొందన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి, అంశాన్ని సమగ్రంగా విచారించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సంఘం నాయకులు తెలిపారు. ముఖ్యంగా డీఎంహెచ్వో, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ తదితర శాఖాధికారులు స్థానిక పరిస్థితులు, ప్రజాభిప్రాయం, ఉపాధులపై ప్రభావం తదితర అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించినట్లు వెల్లడించారు. స్థానిక ఉపాధులు, చిన్న వ్యాపారాలు, పట్టణ ఆర్థిక సమతుల్యతను కాపాడే దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరారు.

## యాడికి మీదుగా నెల్లూరు బస్సులు నడపాలని వినతి

యాడికి మే 18 ( సీమ వార్త )



యాడికి మండల కేంద్రం మీదుగా నెల్లూరు బస్సులను నడ పాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక జనాభా కలిగిన యాడికి పట్టణం నుంచి విద్య, వైద్యం తదితర అవసరాల కోసం పలువురు ప్రతిరోజూ నెల్లూరు కు ప్రయాణిస్తున్నారని,ప్రస్తుతం గుత్తి --తాడిపత్రి మార్గంలో నడిచే నెల్లూరు బస్సులు రాయలచెరువు నుండి వేములపాడు మీదుగా తాడిపత్రి కి వెళుతున్నాయని,యాడికి కి రాకపోవడంతో ప్రజలు 7 కి.మీ. దూరం ప్రయాణించి బస్సులు ఎక్కాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా బస్సుల రూట్ యాడికి మీదుగా ఉన్నప్పటికీ అమలు కావడం లేదని పేర్కొంటూ, కనీసం రెండు నెల్లూరు బస్సులను యాడికి మీదుగా నడిపించాలని పి.జి.ఆర్.ఎస్. ద్వారా తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, రాజశేఖర్, సెల్ పాయింట్ చాంద్ బాషా, రామారావు, పాల్గొన్నారు.

# 15 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

- ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఎన్డీఏ కార్యాలయంలో వినతులు... వెంటనే రంగంలోకి దిగిన అధికారులు
- సత్యసాయి నగర్, రామ్‌నగర్ సమస్యల పరిష్కారానికి చర్యలు
- పార్క్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- ప్రజల వద్దకు పరిపాలన... సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పరిపాలన

ధర్మవరం రూరల్ మే 18 సీమవార్త :

ధర్మవరం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ఇటీవల ధర్మవరం పర్యటన సందర్భంగా ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి గారిని కలిసి ధర్మవరం టౌన్ 31వ వార్డు సత్యసాయి నగర్ ప్రజలు, అలాగే ధర్మవరం రూరల్ కొత్తపేట రామ్‌నగర్ వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంత ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపింది. సత్యసాయి నగర్ ప్రాంతంలో రహదారి సమస్యలు, రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానికులు మంత్రి కి వివరించగా, రామ్‌నగర్ వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంత ప్రజలు అక్కడ చెట్లు, పొదలు అధికంగా పెరిగిపోవడంతో పాములు ఇళ్లలోకి వస్తున్నాయని, అసాంఘిక కార్యక్రమాలు చోటుచేసుకుంటున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఈ సమస్యలపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, తన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబుని, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యని, సంబంధిత అధికారులను ఆ ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. మంత్రి ఆదేశాల మేరకు సోమవారం ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ డీఈ ప్రభాకర్, ఎలక్ట్రికల్ ఏడీ నరసింహ రెడ్డి, సంబంధిత ప్రాంతాలను సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను పరిశీలించినట్లు తెలిపింది. ఈ సందర్భంగా సత్యసాయి నగర్ ప్రాంతంలో గత 15 సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడలను తొలగించి రహదారి పనులను వేగవంతం చేస్తామని హరీష్ బాబు పేర్కొన్నట్లు వివరించింది. అదేవిధంగా రామ్‌నగర్ వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతంలో ప్రమాదకరంగా పెరిగిన జంగిల్‌ను వెంటనే తొలగించాలని, ఎలక్ట్రికల్ డీపీ తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున దాని ఎత్తు పెంచి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపింది. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే ఉద్దేశంతో ఆ ప్రాంతంలో పార్క్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కూడా హరీష్ బాబు అధికారులకు సూచించినట్లు పేర్కొంది. దీనిపై అధికారులు స్పందిస్తూ రేపటిలోగా జంగిల్ క్లియర్ చేయడం, డీపీ పనులు పూర్తి చేయడం జరుగుతుందని, అలాగే పార్క్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు సంబంధించిన ఎస్టిమేషన్ మరియు సాంకేతిక అంశాలను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ప్రజలు సమస్యలు తెలియజేయగానే వెంటనే స్పందిస్తూ అధికార యంత్రాంగాన్ని కదిలించి పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి పనితీరుపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ డీఈ ప్రభాకర్, ఎలక్ట్రికల్ ఏడీ నరసింహా రెడ్డి, సంబంధిత అధికారులు, బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర, బీజేపీ నాయకులు కుంచపు నారప్ప, పోతులనాగేపల్లి రాజశేఖర్ రెడ్డి, కుంచపు రవి, మల్లికార్జున, రఘు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# అధికారులు ఫైల్ చూస్తారు.. ఆదినారాయణ ఆకలి చూశారు

- సత్యసాయి బాబా ఆశీస్సులతో సాగుతున్న అన్నపూర్ణ యజ్ఞం
- గ్రీవెన్స్ బాధితులకు అన్నం పెడుతున్న టీడీపీ నేత సామకోటి
- కలెక్టరేట్‌కు వచ్చే జనానికి 7వ వారం కూడా అన్నదానం
- సీఎం చంద్రబాబు స్ఫూర్తితో.. మంత్రి నారా లోకేష్ బాటలో సామకోటి

పుట్టపర్తి, మే18 (సీమవార్త బ్యూరో) :-

సమస్యలతో కలెక్టరేట్‌కు వచ్చే రైతులు, ప్రజల ఆకలి తీర్చడానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ నడుం బిగించారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రతి సోమవారం జరిగే ప్రజా గ్రీవెన్స్‌కు జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు గ్రీన్ భారత్ ఫౌండేషన్ తరపున 7వ వారం కూడా ఉచిత భోజన సదుపాయం కల్పించారు. భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో సోమవారం దాదాపు 300 మందికి పైగా రైతులు, ప్రజలకు అన్నదానం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తి, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదర్శంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఇది సేవ కాదు, బాధ్యత అని సామకోటి ఆదినారాయణ తెలిపారు. పొద్దున నుంచి లైన్‌లో నిలబడి ఆకలితో ఇబ్బంది పడే రైతులు, వృద్ధులు, మహిళలకు ఒక పూట కడుపు నింపాలన్నదే మా లక్ష్యం. ఇది సేవ కాదు, బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి గ్రీవెన్స్ కోసం వచ్చిన ప్రజలు భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీ ఇవ్వడానికి వచ్చాం, అన్నం పెట్టి పంపుతున్నారు. ఇంతకంటే ఏం కావాలి అని ఓ రైతు ఆనందం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో సామకోటి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు వేసి వచ్చా.... ఆనాటి ఆ అవ్వ కోరిక నెరవేర్చ..!!

-మొదటిపేజీ తరువాయి

ఎస్సీ, బీసీ హాస్టళ్లను కూడా మంజూరు చేశామన్నారు. బీసీ హాస్టల్ కు శాశ్వత భవన సదుపాయానికి నిర్మాణాలు చేపట్టామన్నారు. విలేజ్ క్లినిక్, తాగునీటి కల్పనకు జలజీవన్ మిషన్ కింద వాటర్ హెడ్ ట్యాంకు లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. ఒకవైపు రహదారులు నిర్మిస్తూనే పరిశ్రమలు ఏర్పాటుచ చేస్తున్నామన్నారు. మరో వైపు పెన్షన్లు, మహిళలకు ఫ్రీ బస్, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామన్నారు. ఇటీవల పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ ఫ్యాక్టరీని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. ఈ పరిశ్రమ రాకతో వేలాది మందికి ఉద్యోగాలు రానున్నాయని మంత్రి సవిత తెలిపారు.

**వృద్ధురాలి కోరిక తీర్చా ...**

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో శ్రీరంగాజుపల్లికి ప్రచారానికి వచ్చిన సమయంలో గ్రామానికి చెందిన వృద్ధురాలు తమ గ్రామానికి రహదారి నిర్మించాలని కోరారన్నారు. గ్రామానికి వచ్చే రహదారి లేకపోవడంతో, గర్భిణులు, విద్యార్థులు, రైతులు తమ గ్రామం నుంచి సమీప పట్టణాలకు వెళ్లలేకపోతున్నామని ఆమె తెలిపారన్నారు. రహదారి సౌకర్యం లేకపోవడంతో, తమ ఊరు మగ బిడ్డలకు ఇతర ప్రాంతాలకు చెందిన ఆడ బిడ్డలను ఇవ్వడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదని ఆ వృద్ధురాలు ఆవేదన వ్యక్తంచేశారు. ఆనాడే శ్రీరంగరాజుపల్లికి రోడ్డు నిర్మిస్తానని వృద్ధురాలికి మాటిచ్చానని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ. 3.50 కోట్లతో పరిగి - శ్రీరంగరాజుపల్లికి రోడ్డు నిర్మిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పర్యాటక రంగం పరుగులు పెట్టిద్దాం..!!

-మొదటిపేజీ తరువాయి

సంబంధించి మెట్ల నిర్మాణం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనల కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు. కొండమీద రాయుడు కొండ చుట్టూ గిరి ప్రదర్శన కోసం, నేషనల్ పార్క్ లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని దేవాలయాల్లో, పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన చోట మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరంలో చరిత్రాత్మక ప్రదేశాలు, స్థలాలను గుర్తించడం జరగగా, ఆయా ప్రాంతాల్లో నగరపాలక సంస్థ అధికారులతో కలిసి చరిత్ర తెలిపే విధంగా నేమ్ బోర్డులను ఏర్పాటు చేయడం చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయని, దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఓబులమ్మ, డ్వామా పిడి సలీం భాష, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, డీఈవో ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజు నాయుడు, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఎస్ఈ రాజశేఖర్, ఈఈ షాకిర్, పర్యాటక శాఖ సిబ్బంది దీపక్, సాయి కిరణ్, కమిటీ సభ్యులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్కూటీపై కలెక్టర్ రై రై..!!

**....ఈ-స్కూటర్ పై కలెక్టరేట్‌కు చేరుకున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్.**

**....ఇంధన పొదుపులో భాగంగా సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి ఎలక్ట్రిక్ వాహనంలో కలెక్టరేట్ వచ్చి హాజరైన కలెక్టర్.**

పుట్టపర్తి మే 18:సీమ వార్త



ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ చర్యలు చేపట్టారు. డీజిల్, పెట్రోల్ వాడకాన్ని తగ్గించి, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలనే సందేశంతో ఆయన 'నో వెహికల్ డే' పాటించారు. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు స్వయంగా ఎలక్ట్రిక్ స్కూటర్ నడుపుకుంటూ వచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, భవిష్యత్తు తరాలకు ఇంధనాన్ని ఆదా చేయడానికి ప్రతి ఒక్కరూ వారంలో కనీసం ఒక్క రోజైనా వ్యక్తిగత వాహనాలను పక్కన పెట్టి, ఎలక్ట్రిక్ వాహనాలను లేదా ప్రజా రవాణాను వినియోగించాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ స్వయంగా ఈ-స్కూటర్‌పై రావడంపై కలెక్టరేట్ సిబ్బంది, ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

## ఖాకీల వలలో...టాయ్ కరెన్సీ ముఠా...!!

లేపాక్షి మే 18 సీమ వార్త



ఒక లక్ష అసలు నోట్లు ఇస్తే రూ.10 లక్షల ఫేక్ కరెన్సీ నోట్లు ఇస్తామని నమ్మ బలికి అమాయక ప్రజలకు భారీ మొత్తంలో డబ్బు ఆశ చూపించి, చివరికి టాయ్ కరెన్సీతో మోసం చేయాలని యత్నించిన ముఠాను హిందూపురం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు పోలీస్ అధికారుల వేషధారణలో బాధితులను భయపెట్టి, టాయ్ కరెన్సీని అసలు నోట్లుగా నమ్మించి మోసం చేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందిం చినట్లు పోలీసులు వెల్లడించారు.హిందూపురం పట్టణ సి ఐ రాజ్ గోపాల్ నాయుడు, హిందూపురం - II సి ఐ కరీం, హిందూ పురం రూరల్ సిఐ జనార్ధన్, హిందూ పురం అర్బన్ సీఐ ఆంజనేయులు మీడి యాకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.అరెస్ట్ అయిన నిందితులు వెంకటేష్ ( చిల మత్తూరు), చంద్ర మోహన్ (అనంత పురం)నాగరాజు (బాగేపల్లి, కర్ణాటక)
బాలాజీ (సత్యసాయి నగర్, చిలమత్తూరు)
ఉపేంద్ర (లాలేపల్లి, చిలమత్తూరు) చేయడం జరిగింద న్నారు.

అరెస్ట్ వివరాలు

ఈనెల 17న లేపాక్షి మండలం కొండూరు క్రాస్ మధ్యాహ్నం 2:00 గంటలకు స్వాధీనం చేసుకున్న వస్తువులు,సుమారు రూ.50 లక్షల ముఖ విలువ గల రూ.500 టాయ్ కరెన్సీ నోట్లు. లాటీలు రెండు ఖాకీ ప్యాంట్లు, ఒక ఖాకీ టోపీ,ఒక హ్యాండ్కఫ్ ,డబ్బులు లెక్కించే కౌంటింగ్ మెషీన్జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, హిందూపురం డి.ఎస్.పి కె.వి. మహేష్ పర్యవేక్షణలో హిందూపురం రూరల్ అర్బన్ సీఐలు ఆంజ నేయులు, జనార్ధన్ సూచనలతో లేపాక్షి పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొండూరు క్రాస్ వద్ద అనుమానా స్పదంగా వెళ్తున్న మహేంద్ర స్కార్పియో వాహనాన్ని లేపాక్షి ఎస్సై నరేంద్ర, సిబ్బంది తనిఖీ చేయగా, వాహనం లోని బ్యాగ్ లో భారీ మొత్తంలో టాయ్ కరెన్సీ బయటప డింది.నిందితుల మోసపూరిత ప్రణాళిక

ప్రధాన నిందితుడు వెంకటేష్ తిరుపతికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి ద్వారా అసలు నోట్లను పోలి ఉండే టాయ్ కరెన్సీ తెప్పించాడు. టాయ్ కరెన్సీని అసలు డబ్బుగా చూపించి అమాయకులను మోసం చేయాలని కుట్ర పన్నారు. వెంకటేష్ డీఎస్పీగా, చంద్రమోహన్ ఎస్సైగా పోలీస్ వేషధారణలో వెళ్లి బాధితులను భయపెట్టే ప్రణాళిక రూపొందించారు.బాధితులు వెళ్లిపోయిన తర్వాత వారి అసలు నగదును పరస్పరం పంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు విచారణలో వెల్ల డైంది.

పరారీలో మరో నిందితుడు

టాయ్ కరెన్సీ సర ఫరా చేసినతిరుపతికి చెందిన ప్రసాద్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడి కోసం ప్రత్యేక గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

సిబ్బందికిఎస్పీ అభినందనలు

ఈ కేసును చాకచ క్యంగా ఛేదించిన హిందూపురం సీఐలు ఆంజనేయు లు, జనార్ధన్, రాజగోపాల్ నాయుడు, కరీం, లేపాక్షి ఎస్సై నరేంద్ర చిలుముత్తూరు ఎస్సై శ్రీధర్ మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ అభినందించారు అని తెలిపారు